నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
సోమవారం | 15 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి అన్నారు. మన్నాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన బీరప్ప జాతరకు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరిసిమా రెడ్డి, గొల్ల భాస్కర్, జహీరాబాద్ వైస్ ఎంపీ పీ రాములు,మల్రెడ్డి,బాబాపటేల్, అనంత్ నవీన్,మల్రెడ్డి,అతేర్ గౌరి, ఇమామ్ పటేల్ రెడ్డి, ఇమామ్ పటేలొండ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్, అశ్విరాదం, లడ్డూ, చింటు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసమే బరిలో..



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసమే పార్లమెంట్ బరిలో నిలవాలని నిర్ణయించుకున్నామని భవన నిర్మాణ రంగం కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని కొండ భూదేవి గార్డెన్ లో జరిగిన బి ఎస్ ఆర్ కే ఎస్ జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్మికుల హక్కులపై పోరాటం నిర్వహించలేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను పూర్తిగా విస్మరించాయని అన్నారు. కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకోవాలంటే కార్మిక నాయకుడిగా బరిలో నిలవడమే మార్గమని అన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా బి.ఎస్.ఆర్.కె.ఎస్ నుండి బరిలో ఉంటున్నామని కార్మికులు ఏకతాటి పైకి వచ్చి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్.. అభివృద్ధిలో జిగేల్

- కేసీఆర్ సారథ్యంలో 50 ఏళ్ల ముందుకు.
- రూ.100 కోట్ల అభివృద్ధి నిధితో మీ ముందుకు
- కలెక్టర్‌గా అదరించారు.. ఎంపీగా దీవించండి
- ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామరెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

కలెక్టర్‌గా ఇక్కడికి 100 సార్లు వచ్చానని, నేడు ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలని ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి కోరారు. జగదేవ పూర్‌లో జరిగిన జగదేవపూర్, మర్కుక్ మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ డా వంటేరు యాదవరెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ గా జగదేవ పూర్, మర్కుక్ కు వందల సార్లు వచ్చానని మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలతో మీ సహకారంతో అభివృద్ధి లో భాగస్వామ్యం అయ్యానన్నారు. తెలంగాణ రాక ముందు మన తెలంగాణ,గజ్వేల్, జగదేవపూర్, మర్కుక్ ఎలా ఉండేదని, నేడు ఎంత అభివృద్ధి జరిగిందో మీకు తెలుసన్నారు. గజ్వేల్ అభివృద్ధి లో 50 ఏళ్ల ముందుకు వెళ్లిందన్నారు.. అబద్దపు హామీలు, మాయ మాటలు చెప్పాల్సిన అవసరం నాకు లేదన్నారు.తనకున్న పరిపాలనా అనుభవం తో కేసీఆర్, హరీశ్ రావు ల సహకారంతో మెదక్ ను దేశంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు.అందరూ రికార్డ్ చేసుకోవాలని, గెలిచిన నెల రోజుల్లో 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేస్తానన్నారు. మాజీ కలెక్టర్ వెంకట్రామరెడ్డి కి ఓటు వేస్తే ట్రస్టు ఏర్పాటు చేసి ఆదుకుంటానని గ్రామ గ్రామాన, గడప గడప కు చాటి చెప్పాలన్నారు. ట్రస్టు ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు కోచింగ్, వృత్తి నైపుణ్య కేంద్రాలను ఏర్పాట్లు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ట్రస్టు సేవలను పారదర్శకంగా ఉండటానికి ఆన్లైన్ లో ఉంచడం జరుగుతుందన్నారు. కలెక్టర్ గా ఉన్నపుడు పేద విద్యార్థులు పడే బాధను కళ్లారా చూసి కలత చెందడం జరిగిందని, ఆనాటి ఆకాంక్ష నే నేటి ట్రస్టు ఏర్పాటు కు నాంది పలకడం జరిగిందన్నారు. నైపుణ్యం లేకపోవడంతో యువకులకు ఉపాధి మార్గాలు కరువయ్యాయని, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, వారికి శిక్షణ అందించి, జాబ్ మేళా ఏర్పాటు చేసి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి బీఆర్ఎస్ శ్రేణులకు, నిరుపేదలకు ఉచితంగా అందిస్తామన్నారు.

సుపరిచితుడైన మాజీ కలెక్టర్ పి వెంకట్రావ ంరెడ్డికి ఎంపీ ఎన్నికల్లో ఘన విజయం అందించాలని మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ అంటేనే కేసీఆర్ అడ్డా అని, బీఆర్ఎస్ శ్రేణులు తమ సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ శ్రేణులు వెంకట్రామరెడ్డి గురించి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ బోగస్ హామీలను , రఘునందన్ రావు మాయ మాటలనుప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో బిఆరెస్ బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఆత్మకమిటి చైర్మెన్ రంగారెడ్డి, మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, సుధాకర్ రెడ్డి, జంబుల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ గౌడ్, ఎక్బల్, బుద్ధ నాగరాజు, సంతోష్ రెడ్డి, నాయకులు కనకయ్య, దర్గయ్య,బింగి మల్లేష్,మహేష్ ,బాబు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచార రథాలను ప్రారంభించిన మాజీ మంత్రి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ప్రచార రథాలను మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాములు యాదవ్, అక్బర్, తాహరా బేగం, బర్కత్ ,జుబేర్, ఇస్మాయిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో 133వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాందాస్, ఉపాధ్యక్షులుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా బాబురావు, కోశాధికారిగా రవి, సలహాదారులుగా ప్రవీణ్, విలన్, కుమార్, లక్ష్మణ్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



మల్లన్న సాగర్లో సహపంక్తి భోజనం

నవతెలంగాణ-గజ్వేల్

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కాలనీలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బన్న స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రచించారని అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు అవకాశాలు కల్పించారని తెలిపారు. ఇప్పటికే సమాజంలో దళితులు మైనార్టీల పట్ల వివక్షత కొనసాగుతుందని దాడులు జరుగుతున్నాయని అన్నారు దేశంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగం రక్షించుకోవడం కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-కొండపాక

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య అన్నారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వెలికట్ట గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు కొండపాకలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగారావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు. కొండపాక, దుద్దెడ, మర్పడగ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. దుద్దెడ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహ చారి, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడునరసింహులు అధ్యాపకులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు ఆదివారం దుద్దడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు అప్పటి గురువులకు సన్మానం చేశారు.



కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న 6 గ్యారంటీ హామీలను ప్రతి గడపకు వివరించాలన్నారు.దుబ్బాక మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కడవేర్గు గోపిని నియమిస్తూ ఆదివారం దుబ్బాక సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ సరేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు కరాటే శ్రీకాంత్,దుబ్బాక నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉషయ్యగారి రాజిరెడ్డి,మాదుగుల ఎల్లం,బిల్ల బాలరాజు పలువురున్నారు.

అంగరంగ వైభవంగా గండిగూడెం మల్లన్న జాతర



నవతెలంగాణ-అమీన్‌పూర్

మండలంలోని గండిగూడెం గ్రామంలో మల్లన్న జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఏటా మల్లికార్జున ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జాతర వేడుకలను నిర్వహిస్తుంటారు. ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జరిపి జాతర ఉత్సవాలను కొనసాగించారు. ఈ సందర్భంగా జాతర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు యాదవ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఆ మల్లన్న స్వామి అందర్నీ సుఖ సంతోషాలతో ఉంచాలని ఆ భగవంతుని ప్రార్థించినట్టు నీలం మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ పరిగి నాగేష్, గొల్ల రవికుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, నరసింహ, పటేల్ లక్ష్మీనారాయణ, బండల నరసింహులు, సత్తయ్య, బాలరాజు, శ్రీకాంత్, రఘు, రామకృష్ణ, మహేష్, యాదగిరి, లక్ష్మణ్, శేఖర్,ముత్తంగి అశోక్,వెంకటేష్ గౌడ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ మనోజ్‌కుమార్‌కు పీహెచ్‌డీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మనోజ్‌కుమార్ మనాడిని డాక్టరేట్ వరించింది. 'ఇండోల్, పిరిమిడిన్ ఆధారిత కొత్త యాంటీ క్యాన్సర్, యాంటీమైక్రోబయల్ ఏజెం ట్ల రూపకల్పన, సంశ్లేషణ, జీవసంబంధ పరీక్ష చేసి, సిద్ధా ంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గ దర్శనం వహిస్తున్న డాక్టర్ కె. బాలకృష్ణ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశో ధనలో ఆక్సాడియాజోల్, ఫంక్షనలైజ్డ్ ట్రిఫ్లోరోమీ థైల్ సిఇడో, పిరిమిడిన్ డెరివేటివ్‌లను, పిరిమిడో ఇండోల్ డెరివేటివ్‌లను సంశ్లేషించి, ఈ అణువులు నాలుగు మానవ క్యాన్సర్ కణ తంతువులకు వ్యతిరేక చర్య కోసం మూల్యా ంకం చేసినట్టు ఆయన వివరించారు. పలురకాల క్యాన్సర్లపై ఈ డెరివేటివ్ లను ఉత్పన్నాలు, వాటి యాంటీ మైక్రోబ యాల్ చర్య కోసం సంశ్లేషణ చేసి, అంచనా వేసినట్టు తెలిపారు.మనోజ్ కుమార్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యా లయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, ఫెడరలిజాన్ని, ఆర్థిక స్వావలంబనను కాపాడుకోవాలని.. ప్రమాదంలో పడిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం, మల్లేశం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్‌లో.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. అంబేద్కర్, దేశ ప్రజలు రూపొందించుకున్న రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. భవిష్యత్తులో బీజేపీ మళ్ళీ అధికారంలోకి వస్తే.. రాజ్యాంగాన్ని మార్చేస్తామని నిస్సిగ్గుగా బీజేపీ నేతలు ప్రకటిస్తున్నారన్నారు. ఎన్నికలు జరుపుతారు కానీ ప్రజాస్వామ్యాన్ని మంటగల్పుతారన్నారు. ఇది కొత్త తరహా నియంతృత్వానికి దారి తీస్తున్నదన్నారు. ఆదాని, అంబానీలకు వత్తాసు పలుకుతూ పేదలు, రైతులు, కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. ఆర్థిక స్వావలంబన దెబ్బతీస్తున్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగాన్ని దెబ్బతీసి రిజర్వేషన్లకు అర్థం లేకుండా చేస్తున్నారన్నారు. బీజేపీని ఓడించాలని అప్పుడే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి నాయకులు నరసమ్మ, శ్రీనివాస్, శ్రీధర్, అలీ, యాదగిరి, లక్ష్మణ్, నరసింహులు, వేణు, రాజేశ్వర్, లక్ష్మణ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్‌ను ఇవ్వాలి

- రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. నర్సిములు



నవతెలంగాణ-సదాశివపేట

ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్‌ను ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.నర్సింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ సంఘం సదాశివపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎల్లారం గ్రామంలో ఆదివారం జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. ఉపాధి హామీలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కూలీలు గద్దె దించాలని పిలుపునిచ్చారు. కూలీలకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని పనుల్లో అనేక మార్పులను చేస్తున్నదని మండిపడ్డారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్ ఐడి దగ్గర ఫోటోలు దింపే సిస్టంతో కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అనేక ఇబ్బందులు ఎదురవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో కూడా నిధుల్ని తగ్గిస్తూ, పెట్టిన బడ్జెట్లో గత సంవత్సరం చేసిన పనులకే సరిపోయే విధంగా ఉన్నాయన్నారు. రూ.2 లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయిస్తే తప్ప ఉపాధి పనులు దొరకవన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 10 పదేండ్ల కాలంలో పనిముట్లు, టెంట్లు, మంచినీరు,మెడికల్ కిట్ల లాంటి సౌకర్యాల్ని కట్ చేసిందన్నారు.9 వారాలుగా కూలీలు పనిచేస్తే 15 రోజుల లోపల ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రోజుకు రూ.800, ఏడాదిలో 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి బకాయిలు వెంటనే ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దావీదు, చాంద్‌పాషా, అనంతి, లక్ష్మి, శ్రీనివాస్,జనార్దన్, దావయ్య,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ తిమ్మాయిపల్లి..

- నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం కాంగ్రెస్ నాయకులతో మార్నింగ్ వాక్ విత్ తిమ్మాయిపల్లి క్షేత్రస్థాయిలో నిర్వహించారు. వీదుల గుండా ఇంటింటా ప్రజలను పలకరిస్తూ నెలకొన్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ఎన్నికల అనంతరం పరిష్కరించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పులి క్రిష్ణ, నాయకులు అక్కరవేణి పోచయ్య,మంకాల ప్రవీన్, చెప్యాల శ్రీనివాస్,జెల్లా ప్రభాకర్,తిప్పరవేని బాబు,సంపత్,బోయిని ప్రశాంత్ తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ వట్టి శివారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'హుస్నాబాద్'లో నా బాధ్యత తప్పకుండా నెరవేరుస్తా..

- రాజ్యాంగం దేశ భవిష్యత్‌కి దిక్సూచి..
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో బడుగు బలహీన వర్గాల బిడ్డగా భవిష్యత్తులో రాష్ట్ర మంత్రిగా శాసనసభ్యుడుగా నియోజకవర్గంలో తప్పకుండా నా బాధ్యత నెరవేరుస్తానని రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో సముచిత న్యాయం దక్కాలంటే రిజర్వేషన్ల ప్రక్రియ ఉండాలని , ఓటు తో పాటు సమాన న్యాయం ఉండాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్‌కి దిక్సూచిగా మారిందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మొత్తం భారతదేశంలోనే రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మార్గదర్శి ,దిక్సూచి గా ప్రపంచ దేశాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ అనే పేరు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న , పిసిసి సభ్యులు లింగమూర్తి, అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ,కాంగ్రెస్ హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల అధ్యక్షులు బంక చందు, జంగాపల్లి ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కారు, బైకు ఢీ

- తండ్రి కొడుకులకు గాయాలు
- సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- ప్రమాద విషయాన్ని అడిగి తెలుసుకున్న ఎంపీ బి.బి పాటిల్



నవతెలంగాణ-జోగిపేట

కారు, బైక్ ఢీకొన్న తండ్రికొడులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం మండల పరిధిలోని అల్మాయపేట ప్రధాన రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన మల్లేశం, అతని కొడుకు ప్రసాద్ జోజేపేటకు బైక్ పై వస్తున్నారు. మార్గమధ్యమంలో అల్మాయపేట ప్రధాన రహదారి దాటుతుండగా వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. వెంటనే 108 వాహనానికి సమాచారం అందించారు. జోగిపేట 108 అంబులెన్స్ ఈఎంటి శ్రీనివాస్, పైలట్ కృష్ణమూర్తిలు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ మేరకు జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అటుగా వెళుతున్న ఎంపీ బీబీ పాటిల్ ఆగి వారిని ఆసుపత్రికి తరలించారు.

అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన న్యాయవాది చంటి ప్రభు



నవతెలంగాణ-వట్‌పల్లి

వేసవి కాలంలో ప్రజలకు వేసవితాపాన్ని నివారించేందుకు అంబలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు న్యాయవాది చంటి ప్రభు తెలిపారు. వట్‌పల్లి చౌరస్తాలో కీర్తిశేషులు చంటి మానెమ్మ, శివయ్యల జ్ఞాపకార్థం అంబేద్కర్ 133 జయంతిని పురస్కరించుకొని ఆదివారం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులు అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంబలి సేవించడం ద్వారా శరీరానికి మంచి పౌష్టికాహారమైన అందడంతోపాటు ఆరోగ్యకరమైన ఉపయోగము ఏర్పడుతుందన్నారు. రాబోయే రోజుల్లో కూడా తన వంతుగా పేద వర్గాల అభ్యున్నతికి సామాజిక సేవలను చేపడతానన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి కోర్టులో సీనియర్ న్యాయవాదిగా కొనసాగుతూ.. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులుగా మంత్రి దామోదర సహకారంతో సేవ చేస్తున్నట్టు చెప్పారు. తన తల్లిదండ్రులు కీర్తిశేషులు మణెమ్మ, శివ్వయ్య జ్ఞాపకార్థం తన సంపదలో కొంతమొత్తాన్ని సమాజ సేవకు ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా వట్‌పల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అదేవిధంగా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన దళిత సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్రి అపర్ణ, ఉమ్మడి రేగోడు మండల మాజీ జెడ్పీటీసీ పత్రి విట్టల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్, ఈశ్వరప్ప, మేడికొంద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాచుర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, గోపాల్ రెడ్డి, శ్రీహరి, శ్రీకాంత్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం వద్దు.. బ్యాలెట్ ముద్దు



నవతెలంగాణ-సదాశివపేట

2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో 'ఈవీఎం వద్దు.. బ్యాలెట్ ముద్దు' అని సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, పట్టణ కార్యదర్శి వినోద సంయుక్తంగా మాట్లాడుతూ.. ఈ పదేండ్ల కాలంలో దేశానికి మోడీ చేసిందేమీ లేదన్నారు. అందరికీ మంచి రోజులు వస్తాయని మోడీ చెప్పాడని.. అయితే దేశంలోని బడా పెట్టబడుదారులకే మంచిరోజులు వచ్చాయన్నారు. . పేదరికం మరింత పెరిగి పోయిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో తాము400 సీట్లు గెలుస్తామని మోడీ చెప్తున్నారని.. అయితే అందుకు గల ధైర్యం కేవలం ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయడం మాత్రమే అని ఆరోపించారు. ఏ బటన్ నొక్కిన బీజేపీకే ఓటు పడే విధంగా సెట్ చేసుకోవడం అంటూ విమర్శించారు. మోడీకి ఈ దేశ ప్రజల మీద ఏమైనా నమ్మకం ఉంటే.. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలను తొలగించి బ్యాలెట్ విధానాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి ముస్తఫా, సాధిక్ అలి, మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి ఏఐటీయూసీ నాయకులు శంకరప్ప, ఎండి ఉమర్, దుర్గయ్య, పోచయ్య, పూలమ్మ, రహిమా బేగం, నాగలక్ష్మి, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న నీలం మధు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు మండలంలోని ముత్తంగి డీఎస్ కాలనీలో మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన పూజలు నిర్వహించి, మణికంఠుడు దీవెనలు పొందారు. ఈ సందర్భంగా మణికంఠ సేవా సమితి వారు నీలం మధు ముదిరాజు ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు అశోక్, నిర్వాహకులు శ్రీరామ్ మూర్తి, రామకృష్ణ, సుబ్బారావు, సుందర్ నారాయణ, వెంకటేష్ శ్రీనివాస్, గౌరీ నాయుడు, పోలినాయుడు, అయ్యప్ప భక్తులు, అభిమానులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని ఇంద్రానగర్ తండాకు చెందిన లక్ష్మణ్ నాయక్ తల్లి ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, నాయకులు జనార్ధన్ సార్, నాయకులు, కార్యకర్తలు, తండా ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి అంబేద్కరుడికి ఘన నివాళ్లు..

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రప టాలకు పూల మాలలు వేసి ఘనమైన నివాళ్లర్పించారు. ప్రస్తుతం రాజ్యాం గం ప్రమాదంలో ఉన్నదని.. రాజ్యాంగాన్ని కాపాడ ఃకోవడ మే అంబేద్కర్‌కు మన మిచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యేలు, ప్రజాసంఘాల నాయకులు పిలు పునిచ్చారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నదని.. రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంస్ చైర్మెన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్‌లు విజయ్ కుమార్, పెంటారెడ్డి, షైక్ ఫరీద్, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, తంజీమ్, శంకర్ నాయక్,జహీరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ సొసైటీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మెన్ నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ ఎంపీ అభ్యర్థి బి.బి పాటిల్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవాతలోనూ పాల్గొన్నారు. అదేవిధంగా ధనుర గ్రామంలోనూ అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాటాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలు మరువలేమని, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు.

పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ పాల్గొని.. అంబేద్కర్ విగ్రహనికి పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ అందరివాడు అని అన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. అనంతరం బుద్దిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రాంచందర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చిన్ననాటి నుంచి కుల వివక్ష, అంటరానితనాన్ని అనుభవించాడన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా విద్యకు ప్రాధాన్యతినిచ్చి బాగా చదవుకుని.. ప్రపంచ మేధావిగా ఎదిగాడన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, నర్సిములు, పవన్ లక్మాన్, తుల్జారం, ఫహీం, ప్రభాకర్, ముజయత్, బక్కన పాల్గొన్నారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుక లను సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ కార్యాలయం నుంచి బాబాసాహెబ్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలైన సామాజిక, రాజకీయ సమానత్వము, ఆర్థిక సమానత్వం నేటికీ సమాజంలో కరువైంద న్నారు. నేడు కొన్ని దుష్టశక్తుల కారణంగా రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాగాన్ని పరిరక్షించాల్సిన బాధ్య త ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మహీ ంద్రా యూనియన్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, పిరామిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి నరేష్, వివిధ పరిశ్రమలు, రంగాల సీఐటీయూ నాయకులు బాబు, పాషా, బాల్‌రాజ్, రాజు, బక్కన్న పాల్గొన్నారు.

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ.. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, మల్లేష్ , రాఘవేంద్ర, విష్ణువర్ధన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికి సమానత్వం, సౌభ్రాతత్వం, రిజర్వేషన్లు అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్, భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని చిట్కుల్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతినికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సామాజిక అసమాన తలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు చిన్న, వైస్ ప్రెసిడెంట్ రాజు, ప్రవీణ్ అనిల్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ రెడ్డి, వి నారాయణ రెడ్డి, నరసింహులు, వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి కవిత, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, మురళి, ఎస్.ఎం.ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే పట్ల సంజీవరెడ్డి, ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని బాబా సాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబెద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ శశికళ యాదవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రైతు సమన్వయ సమి తి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ నజీబ్ తదితరులు ఉన్నారు.

ఖేడ్ సీఐటీయూ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. సీఐటీయూ నాయకులు సతీష్, కేవీపీఎస్ లక్ష్మణ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : స్థానిక పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ, కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేర్వేరుగా పులమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పరితపించి వారి జీవితాల్లో సామాజిక విప్లవ స్ఫూర్తి నింపిన ప్రదాత అని అన్నారు. స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరూ సమనత్వంతో జీవించాలని, భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కాంక్షతో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, నాయకులు అడివయ్య, అశోక్, కృష్ణ, ఆశన్న గౌడ్, అంజగౌడ్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి అశోక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది సుభాష్ మద్దూరి శివకుమార్, సహాయ కార్యదర్శి దాస్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు,మహేష్, గంగారాం, నాయకులు శ్రీనివాస్ శ్రీహరి,చింటూ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా నాయకులు కార్తీక్, ప్రేమ్, కుమార్, రాజేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

పాత బస్‌స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నాయకులు రాములు, రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్లు రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, ఖంరోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ భాస్కర్, జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ ఆధ్వర్యంలో 'అంబేద్కర్ పరుగు' (రన్ ఫర్ అంబేద్కర్) కార్యక్రమాన్ని సంగారెడ్డి ఐబీ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టారు. సీనియర్ దళిత నాయకులు నాగయ్య సార్ జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండాపురం జగన్ మాట్లాడుతూ.. యువతకు అంబేద్కర్ చేసిన త్యాగలు, కృషి, ఆయన విజ్ఞానం తెలపడానికి ఈ రన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ సీనియర్ దళిత నాయకులు రామారావు యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాల్, టీఎఎస్ఎస్ కార్యదర్శిల్లు మురహరి, శేఖర్, విల్సన్, జేల్ల సురేష్, ప్రసాద్, రాజు, బాలు పాల్గొన్నారు.

అస్త్రాబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కమిటీ హాల్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, శ్రీకాంత్, అశ్విన్, అంబేద్కర్ యువ సంఘం నాయకులు శ్రీనివాస్, కిరణ్ కుమార్, అరుణ్ కుమార్, మహేష్ కుమార్, అనిల్, హనుమంతరావు, శాంతి కుమార్, రామచందర్, బాల్రాజ్, సాయి, హరి, అక్షయ్, నవనీత్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి 13 వ వార్డు పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ఖాళీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అందరూ సిద్ధం కావాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీఅసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు రవీందర్ వెంకటేశం, వినోద్, కోశాధికారి శివ, నాయకులు తేజు రామ్, హరి సింగ్, కిషన్ శ్రీనివాస్, విజయ్, అశోక్, చందు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి యాదగిరి, యూనియన్ నాయకులు శోభ మరియమ్మ, రజి త, సునీత, అలీమా, రాజు, దత్తు, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపల్లి శిల్పా వెంచర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళ్లర్పించారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. సీఐతయూ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, కాంగ్రెస్ 17వ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం, వెంకటేశం, బిజెపి, అంబేద్కర్ యువజన సంఘాలు, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కో-ఆర్డినేటర్ గోపాల్, అక్సానిపల్లిలో జెడ్పీటీసీ రమేష్ లు పూలమాలలు వేసి ఘన నివాళ్ల అర్పించారు.

గుమ్మడిదల : మండలంలోని గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, మంబాపూర్, నల్లవల్లి, కొత్తపల్లి, అనంతారం, కానుకుంట, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అన్నారం గ్రామ పరిధిలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు డప్పు శ్రీనివాస్ తనసొంత నిధులతో పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : విద్యావేత్తగా న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ అని సిర్గాపూర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బాబు, దళిత సామాజిక జిల్లా నాయకులు దేవదాస్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాబు రావు, బేగరి సాయిలు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కల్హేర్, సిర్గాపూర్, నిజాంపేట మాసన్ పల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ దళిత సంఘాల, కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత బహుజన నాయకులు దేవదాస్, ఎర్రోళ్ల గంగారాం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచయ్య, కేవీపీఎస్ మండల ఉపాధ్యక్షులు సాయిలు, ఎల్లయ్య, అనిలా సాయిలు, నర్సింలు, రమేష్ సెట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేవునిపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్డీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు భూమయ్య, సాయిలు, నారాయణ, వినోద్ కుమార్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ప్రతినిదులు, దళిత రత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలలో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొని మహనీయుడు అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు గంగు రమేష్, ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, నాయకులు ప్రతాపరెడ్డి, నరేష్, సుధాకర్, రమేష్ మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి, పుట్టి భాస్కర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ ఎంపీటీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు యువకులు నాయకులు ఉత్సవ కమిటీ నేతలు అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

కాజిపల్లి పారిశ్రామిక ప్రాంత టీఐడీసీ పరిశ్రమలో కార్మికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పుల్కల్ : ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చౌటకూర్ మండలంలోని శివంపేట గ్రామంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నత్తి దశరథ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ, నర్రెగూడెం విలేజ్, శివాలయం క్రాస్ రోడ్డు, అమీన్పూర్ గ్రామంలో అంబేద్కర్ వాదులు సందీప్, బోయిని పెద్దులు, అమీన్పూర్ శ్రీనివాస్, ఆశగారి లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమీన్పూర్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి, బహు భాషా కోవిధుడు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, స్వాతంత్రోద్యమ నాయకుడు, ప్రముఖ సంఘసంస్కర్త, అణగారిన అట్టడుగు వర్గాల గొంతుక, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడి మహిళా హక్కుల కోసం తన కేంద్ర మంత్రి పదవినే వదులుకున్న గొప్ప మానవతావాది అని కొనియాడారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడిందని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజలని ప్రాంతం, కులం, తెగల పేరు మీద విభజిస్తూ, ఆయా వర్గాల మీద దాడులు చేస్తూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. భారత సమాఖ్య ,లౌకిక స్ఫూర్తికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందని, రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేయడం అత్యంత బాధాకరమన్నారు. దీనిని దేశ ప్రజలందరూ గుర్తించి వారి హక్కులను సాధించుకునేందుకు మరియు అంబేద్కర్ ఆశయాలను, ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మున్నా, విజయ్ నాయక్, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు మన్నే రవీందర్, ప్రధాన కార్యదర్శులు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, మాజీ వార్డ్ సభ్యులు పెద్దబానోళ్ళ ప్రకాష్, ఏనుగు గోపాల్ రెడ్డి, బోయిన పెద్దలు ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : అంబేద్కర్ యువజన సంఘం సదాశివపేట పట్టణ మరియు మండల అధ్యక్షులు గొంగ్లూర్ ప్రభు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, సదాశివపేట కౌన్సిలర్లు చౌదరి ప్రకాష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలను సదాశివ పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలైన సామాజిక, రాజకీయ సమానత్వం, ఆర్థిక సమానత్వం నేటికీ సమాజములో కరువైందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజా సంఘాల నాయకులు అనిల్, మల్లేశం, శ్రీకాంత్ మహేష్, ప్రభు, శ్రీశైలం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఆత్మకూర్, తంగెడపల్లి గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తలారి మల్లేశం మాట్లాడుతూ.. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ మండల కార్యదర్శి మహేష్, కేవీపీ ఎస్ నాయకులు లక్ష్మయ్య, ఆనంద్, అనిల్, ప్రదీప్, దినేష్, పం డు, బందయ్యా, శ్రీనివాస్, సందీప్, ప్రశాంత్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని గంగ్వార్, రాఘవపూర్, న్యాల్‌కల్, మామిడ్గి, రేజింతల్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామ సంఘాల నాయకులు సిద్ధి లింగయ్య స్వామి, రాఘవాపూర్ విట్టల్, బసవరాజ్, అంబేద్కర్ సంఘాలు పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు ఎల్గోయి గ్రామంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ..దేశంలో నేటికీ అంటరానితనం, పేదరికం, ఆర్థిక అసమానతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని అందుకు ఓటు హక్కు ద్వారానే సరైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, ఎంపీటీసీ సంగీత గుండప్ప, నాయకులు నందకుమార్ కుల్కర్ని, శంకర్, బాబు మియా, ఖయ్యూం, అజీజ్, రామయ్య, విట్టల్, పెద్ద గొల్ల బసవరాజ్, రవికుమార్ కుల్కర్ని, టి నర్సింలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మదిరి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సాయి చరణ్ ఈ జయంతి వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండల కేంద్రమైన మునిపల్లితోపాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల యువజన సంఘం ఆధ్వర్యంలో మునిపల్లి చౌరస్తా నుండి కంకోల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని మేళాసంఘం గ్రామంలో అంబేద్కర్ సంఘం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ లు మాజీ వార్డ్ మెంబర్లు యువజన సంఘాల నాయకుడు గ్రామస్తులు పాల్గొన్నారు.



























నవతెలంగాణ
మెదక్
సోమవారం | 15 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ శ్రీనివాస్



నవతెలంగాణ-మనోహరాబాద్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్రి వేడుకలను ఆదివారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తూప్రాన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి ఎస్‌టి కమీషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ నాచగిరి దేవస్థానం చైర్మన్ కొట్టాల యాదగిరి, తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విస్డం రైసింగ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



నవతెలంగాణ-సదాశివపేట

డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను విస్డం రైసింగ్ ఫౌండేషన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తమ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేష, కె. శ్రీనివాస్, అరవిందరావు, అరుణ్, నరేష్, సుభాష్, రాజు, సురేందర్, సత్యానందం, పి. శ్రీనివాస్ సాయికుమార్, నర్సింలు, విష్ణు, ప్రేమ్, సందీప్, దివాకర్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా సీతారాముల పల్లకి సేవ



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో సీతారాముల పల్లకి సేవ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో గరుడ వాహనంపై ఆదివారం సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి భక్తులు భజనలు కీర్తనలు పాడుతూ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజరి కనకరాజు ఎంపీపీ జంగం శ్రీనివాస్ గ్రామ పెద్దలు భక్తులు మురళి పంతులు ఆర్ ఎన్ సంతోష్ కుమార్ దస్వంత్ సీతారామారావు శ్రీహరి శ్రవణ్ కుమార్ వెంకటేశం సతీష్ గౌడ్ అధిక సంఖ్యలో యువకులు భక్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల పరిధి పెద్దాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ చేశారు. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆదివారం జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీటీసీ బాబు హాజరై విగ్రహ దాత దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు దళిత బహుజనుల అభివృద్ధి కోసం బాటలు వేసిన రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వచ్చే సంవత్సరంలోపు ఆవిష్కరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో చిప్ప మహేష్ దార కృష్ణ దాసరి అభిలాష్ చిప్ప నరేష్ బాబు నవీన్ అభ్యుదయ శ్రీకాంత్ పోచయ్య రాజు ప్రశాంత్ సంజీవులు తదితరులు ఉన్నారు

విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

గత నాలుగు రోజుల నుంచి మండల కేంద్రంలో పెద్దమ్మ ఉత్సవాలు జరిగిన విషయము అందరికీ తెలిసినదే ముదిరాజ్ కుల పెద్దమనిషి ఆహ్వానం మేరకు విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కష్టపడి పార్లమెంటు ఎన్నికలలో పనిచేయాలని సూచించారు. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రభాత రావు, దేమే యాదగిరి, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఆకుల బాలయ్య, కాకి రాజయ్య, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, మహమ్మద్ మసూద్ అలీ, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, పెద్ద పైడి రాజిరెడ్డి, రామ్ రెడ్డి, చల్మెట్ నరేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

గ్రామాల పరిశుభ్రతే యువత లక్ష్యం

గ్రామాలలో స్వచ్ఛభారత్ చేపడుతున్న యువకులు



నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా వివిధ గ్రామాల యువత లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ చేపడుతూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. తూప్రాన్ మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో మేకిన్ మల్కాపూర్ యువత చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం ఇతర మండలాలకు చేరింది. దానిని ఆదర్శంగా తీసుకున్న మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యువత గత 302 వారాలుగా స్వచ్ఛభారత్ చేపడుతూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. కూచారంలో నేచర్ ఐకాన్ యువత గ్రామంలోని ఎస్‌సి కమిటీ హాలు వద్ద పేరుకున్న చెత్తను శుభ్రం చేశారు. కూచారంను ఆదర్శంగా తీసుకున్న జీడిపల్లి గ్రామ యువత గత 10 వారాలుగా స్వచ్ఛభారత్ చేపతున్నారు. గ్రామంలోని గాంధీ నగర్ కాలనీలో పేరుకున్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం యువత చిన్నారులతో కలిసి బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

మదన్ రెడ్డి వెంటే నేనుంటా

గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత మదన్ రెడ్డిదే
అజ్జమరి తాజా మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల రైతాంగ అభివృద్ధికి కృషి చేసిన ఘనత మదన్ రెడ్డిదేనని అజ్జమరి తాజా మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి అన్నారు. చిలిపిచేడ్ మండల పరిధిలోని అజ్జామరి గ్రామానికి మంజీరా నదిపై రూ.7.60 కోట్లతో చెక్ డ్యాం, కోటి రూపాయలు నిధులు వెచ్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడంలో మదన్ రెడ్డి చేసిన కృషి సాటి లేనిదన్నారు. సోమవారం రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు పరశురాం రెడ్డి తెలిపారు. రెండు పర్యాయాలు నర్సాపూర్ ఎమ్మెల్యేగా కొనసాగిన చిలుముల మదన్ రెడ్డి పార్టీలకతీతంగా పని చేశారన్నారు. మదనన్న వెంటే ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.


మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్

ఎండాకాలంలో ప్రయాణికుల దాహం తీర్చడానికి సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ తండ్రి కి.శే.తాండ మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయని ఎంపీపీ పాండు గౌడ్ , జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని పాములపర్తి గ్రామంలో సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి మాతృమూర్తి తండా బుచ్చమ్మ తో కలిసి ఏర్పాటు చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తండా బాలకృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులు ,గ్రామస్థులు, తదితరులున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ రిఫీలింగ్



నవ తెలంగాణ-రాయపోల్

నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ రీఫీలింగ్ చేస్తూ డొమెస్టిక్ గ్యాస్ సిలిండలను కమర్షియల్ గ్యాస్ సిలిండర్లుగా మారుస్తూ హైదరాబాద్‌లోని వివిధ హెూటల్లు, రెస్టారెంట్‌లకు తరలిస్తూ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న సంఘటన రాయపోల్ మండల కేంద్రం భారత్ గ్యాస్ గోదాంలో చోటు చేసుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు గత కొద్ది రోజులుగా రాయపోల్ మండల కేంద్రంలో భారత్ గ్యాస్ గోదాంలో అక్రమ వ్యాపారానికి పాల్పడుతూ గోదాం యజమానులు 14.2 కిలోలు ఉండే డొమెస్టిక్ సిలిండర్‌ల నుంచి 19 కిలోల కమర్షియల్ సిలిండర్లలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండానే గ్యాస్ రీఫీలింగ్ చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండరలను వారికి ఉన్న పరిమితిలోనే గ్యాస్ సిలిండర్లను విక్రయించుకోవాలి. కమర్షియల్ సిలిండర్లను ఎలాంటి అనుమతులు లేకుండా హైదరాబాదులో ప్రైవేట్ హెూటల్, రెస్టారెంట్లుకు నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ విక్రయాలు జరిపి అధిక మొత్తంలో డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అభి వర్షన్ గ్యాస్ గోదాంలో తనిఖీలు చేపట్టి విచారణ చేపడుతున్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను దళిత సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని రెడ్ ఫోర్ట్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం. చిల్డ్రన్ పార్కులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహా వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, దళిత సంఘాల నాయకులు నాగరాజు, శాంతా కుమార్, పంబల బిక్షపతి, రామచందర్, నరేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కూచన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని బూరుగుపల్లి,రాజుపేట,కొత్తపల్లి, బొగడ భూపతిపూర్, సర్దన, హవెలిఘనాపూర్, బ్యాతోల్, ఫరీద్ పూర్, శమ్నా పూర్, పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు జెండా ఎగురవేసి, ర్యాలీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, బూరుగుపల్లి ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరశురామ్ గౌడ్, మెదక్ మండల మాజీ వైస్ ఎంపీపీ దుంబాల శంకర్,మాజీ సర్పంచులు సవిత శ్రీకాంత్, శ్రీనివాస్, దేవా గౌడ్, అక్బర్, సాయిలు, సౌందర్య వినోద్, నాయకులు లింగాల సంతోష్, సంజీవులు, సిద్దగిరి గౌడ్, రామచంద్ర రావు, రాజేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు మలిశెట్టి రవి, కిరణ్, సన్నీ నరేష్, మరికిలి వెంకటి, టీచర్ శివయ్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రకారం భారతదేశ పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాలమహానాడు అధ్యక్షుడు బండారి చంద్రయ్య , నిజాంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మాటా బాబు, ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్, గరుగుల శ్రీనివాస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, పప్పుల సిద్ధరామిరెడ్డి, టంకరి లక్ష్మణ్, బండారి తిరుమలయ్య బండారి ఎల్లయ్య లద్ద రాజగోపాల్, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, నాగరాజ్, విజయ్ చరణ్, ప్రశాంత్, రంజిత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతో పాటు ఖాజాపూర్, అగ్రహం, సూరారం, మడూర్, ఎస్ కొండాపూర్ తదితర గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల మాన ప్రాణ రక్షణకు రాజ్యాంగం రచించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మెదక్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ముత్తిగళ్ళ రామచంద్రం అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బందెల సాయిలు, జిల్లా అధికార ప్రతినిధి బాలస్వామి, మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, నవీన్, సంజీవ్, వెంకట్, గణేష్ ఉదయ్, సుధాకర్, ఆకారం, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో పెద్ద హరిజనవాడలో యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మల్లంపేట్. యూసుఫ్ పెట్, నాగ్స్ న్ పల్లి, మినుపూర్, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ చిందం సబితా రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జై భీం జెండాను ఎగురవేసి, కేక్ ను కోసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జీవన్. ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, మ్యాతరి సిద్ధిరాములు, కందరి ప్రశాంత్, వై కుమార్,, దొంతి పెద్ద స్వామి, దొంతి చిన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-వెల్దుర్తి

ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట్ మండలాల్లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో భీం వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో మాసాయిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో జెండావిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాల నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహెూన్నత కీర్తి శిఖరం అని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలోగ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పేట ఎంపీపీ జగన్ శ్రీనివాస్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, నాయకులు ఆర్యన్ సంతోష్ కుమార్, దుర్గా భవాని నరసింహ చారి అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు శంకరయ్య సాయిలు మైసయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.













నేడే సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్న ఎలక్షన్‌రెడ్డి

భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు సర్పంచ్‌లతో వెళ్లనున్న ఎలక్షన్‌రెడ్డి
గజ్వెల్ నియోజక వర్గంలో బీఆర్ఎస్‌కు షాక్



నవతెలంగాణ-మనోహరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజక వర్గం గజ్వెల్‌లో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగలనుంది. బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమ సమయం నుంచి పనిచేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడు సార్లు భారీ మెజారిటీతో గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన ఎలక్షన్‌రెడ్డి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనుండడంతో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బలాంటిదేననే చెప్పాలి. తూప్రాన్, మనోహరాబాద్ మండలాలతో పాటు నియోజక వర్గంలో రాజకీయ భీష్ముడిగా పేరు గాంచిన ఎలక్షన్‌రెడ్డి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసి మంచి పేరును సాధించారు. గత కొన్ని రోజులుగా తన స్వగ్రామం రామాయిపల్లిలోనే నివాసం ఉంటూ వచ్చిన ప్రజల కష్టాలను తీరుస్తూ వారికి అండగా ఉంటున్నారు. కాగా సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆయన వెంట గజ్వెల్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు సర్పంచ్‌లు, మనోహరాబాద్ నుంచి సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో ఆయన వెంట వెళ్లి ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ఆయన తెలిపారు. ఏది ఏమైనా గజ్వెల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగానే భావించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం వచ్చే పార్ల మెంటు ఎన్నికలపై పడి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే పరిస్థితి నెలకొంది.

మెదక్ సీటు ఎప్పటికీ బీఆర్ఎస్‌దే

- ప్రతి కార్యకర్త ధీమాగా కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలి
- ప్రజా సేవకుడిగా వొచ్చా ఆశీర్వదించాలి
- యువత కోసం 100 కోట్లతో ట్రస్టు
- బీఆర్ఎస్.ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి

నవతెలంగాణ- మనోహరాబాద్

మెదక్ గడ్డ అంటేనే గులాబీ అడ్డ అని, మెదక్ సీటు ఎప్పటికీ బీఆర్ఎస్‌దేనని మెదక్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురడం ఖాయమని ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు.. తూప్రాన్‌లో జరిగిన తూప్రాన్ పట్టణ, మండల, మనోహరబాద్ మండల పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ డా వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలతో కలిసి మాట్లాడారు. గడా అధికారిగా, కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌గా ఇక్కడ పనిచేయడం జరిగిందన్నారు.. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గజ్వెల్ నియోజకవర్గం అభివృద్ధిలో 50 ఏళ్ళు ముందుకు పోయిందన్నారు. మాయ మాటలు రావని, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వొస్తున్నానన్నారు. కలెక్టర్‌గా ఖ్యాతి ఇచ్చిన ఈ గడ్డే నాకు రాజకీయ జీవితం కూడా ఇవ్వాలని కోరారు మాజీ కలెక్టర్‌గా ఉన్న తనకు మెదక్ ఎంపీగా పార్లమెంటులో అడుగు పెట్టె అవకాశం కల్పించాలన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామని ఆయన జయంతి సందర్భంగా నివాళి అర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.

ట్రస్టు ద్వారా యువతకు అండగా నిలుస్తా

తనకు డబ్బు మీద యావ లేదని, పేద ప్రజల సేవ మీదనే తన దృష్టి ఉందన్నారు. తాను చేసే సేవ 50 ఏళ్ళు తన పేరు నిలిచి ఉండేలా అభివృద్ధి చేయాలన్నదే తన ధ్యేయమన్నారు. మాది రాష్ట్రంలోనే అతిపెద్ద ఉమ్మడి కుటుంబమని, 30 మంది ఒక్క చోటనే ఉంటామని, ఒక్క దగ్గరే తింటామని తెలిపారు.. ఎంపీ గానే కాకుండా తన ఉమ్మడి కుటుంబ సభ్యుల సహకారంతో 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి మీకు అండగా ఉంటామన్నారు. యువతీ, యువకులకు కోచింగ్ కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి తర్వాత జాబ్ మేళా వేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలకు సైతం కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అండగా నిలుస్తామన్నారు. యువత చెడు దారిలో పడకుండా సరైన దారిలో నడిచేలా చూస్తామన్నారు. మీ ఆశీర్వాదంతో ఎంపీగా గెలవడం ఖాయమన్నారు..



వెంకట్రామరెడ్డి గెలుపు ఖాయం

ఎంపీ ఎన్నికల్లో మాజీ కలెక్టర్ పి వెంకట్రామరెడ్డి విజయం ఖాయమని బీఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, టీ ఎస్ ఎంఐడీసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. స్వార్ధ పరులే పార్టీలు మారుతారని, ఖరుడు గట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలున్నారని వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, జడ్పీటీసీ రాణి సత్యనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఎంపీపీ పురం నవనీత రవి, మాజీ ఏఎంసీ , రైతుబంధు చైర్మన్ లు మాదాసు శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు సతీష్ చారి, బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, గుమ్మడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆంజనేయులు మన్నే శ్రీనివాస్, నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి, కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చక్రవర్తి, నాగరాజు, బురాన్, అహ్మద్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైవిధ్యభరితమైన
ఈ భూమిపై విజ్ఞానంతో
ధైర్యంగా అతను నిలబడ్డాడు,
అతని పిలుపుతో
లోకం ఇంకా కదులుతూనే ఉంది...
మనిషికున్న కనబడని
ప్రతీ గొలుసును ఛేదించడానికి,
సవాలు చేయడానికి ఆయన జీవితాన్నే
అంకితం చేశాడు.
అన్యాయం యొక్క లోతులలో నుండి
అతను లేచాడు,
అతని కలమే అతని కత్తి,
అతని పదాలే బాణాలు.
అణగారిన ప్రతీ మనిషికి శ్వాసాజ్యోతి,
అతని పోరాటమంతా
న్యాయం వైపే...
అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ.
సమానత్వం - న్యాయం
ప్రతిరోజు వెలుగులోకి రావడానికి
రాజ్యాంగమై బాటలు వేశారు.
దార్శనికుడైన నిజమైన రాజకీయ
నాయకుడు, మార్గదర్శి - ఒక
వెలుగాయన.
నిత్యం నడిచే చరిత్ర తనే,
నిత్యం నడిచే వర్తమానమూ తానే,
నిత్యం నడిచే భవిష్యత్తూ ఆయనే.
కోట్లాది హృదయాలలో
అతని వారసత్వం వర్ధిల్లుతుంది,
అతని బోధనలు, ఆదర్శాలు మన
జీవితాల్లో నక్షత్రాల వలే వెలుగుతూనే
నడిపిస్తాయి.
మానవ హక్కుల యోధుడు,
మనందరి మస్తిష్క కేతనం -
డాక్టర్ బిఆర్ అంబేద్కర్,
ఎప్పటికీ స్వేచ్ఛగా చల్లని
ప్రాణవాయువై
మనసు తాకుతూనే ఉన్నాడు.
(అంబేద్కర్ జయంతి సందర్భంగా)



- కె. శ్రీనివాసాచారి
ఫోన్ నం:
7780664115.

అధిక వడ్డీ వసూలు చేస్తున్న వ్యాపారులపై దాడులు



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చేర్యాల పట్టణంలో అధిక వడ్డీ వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారులపై పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. వడ్డీ వ్యాపారం చేస్తున్న వారి నుంచి డబ్బు, బంగారు, వెండి ఆభరణాలు, విలువైన అప్పు పత్రాలు, ప్రాంసరీ నోట్స్, సెల్ డిడ్, డాక్యుమెంట్, రిజిస్టర్స్, అప్పు పత్రాలతో పాటు నగలు, పట్టాదారు పాస్ పుస్తకాలు స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల ఎస్ఐ ఓడాటి దామోదర్ తెలిపారు. వడ్డీ వ్యాపారులు చేర్యాల పట్టణానికి చెందిన తేరాల శంకర్, బచ్చు మురళి, ఎల అంజయ్య, పులిగిల్ల సుధాకర్ , సోలంకి దుర్గారావుల నుంచి వివిధ రకాల వస్తువులను స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చెట్కూరి కమలాకర్ యాదవ్



నవతెలంగాణ-మద్దూరు

సీఎం రేవంత్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, సహకారంతో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అదనపు జిల్లా కలెక్టర్ నివాళులు



నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

బాబాసాహెబ్ డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకుని ఆదివారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆద్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. అనంతరం జిల్లా అదరపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి, వర్ధంతిలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నావమని అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం ప్రభుత్వం ఏర్పాటుతో దేశంలో ప్రజలకు వెనుకబడిన వర్గాలకు షెడ్యూల్ కులాల వర్గాలకు ప్రభుత్వాలు విద్య ఉద్యోగ వైద్య సంక్షేమం ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు .జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి కవిత మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



నవ తెలంగాణ - మిరు దొడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా లింగుపల్లి, మిరుదొడ్డి గ్రామాలకు చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు యువత పెద్ద ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకులు జర్నలిస్టు మహేష్ లు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారానే దేశంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ, సమానత్వం, జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మాల మహానాడు జిల్లా నాయకులు స్వామి,అస్క స్వామి, మద్దెల సుదర్శన్, పెద్ద లింగన్న గారి కిరణ్, , అల్లిబిల్లి కుమార్, మద్దెల మహేష్,నక్క సాయి, పోడేటి నర్సింలు, రాజు కిరణ్, మహేష్, మల్లయ్య, చందు భాస్కర్ , లక్ష్మణ్ బాలకిషన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్పూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణకై ఉద్యమం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు



నవ తెలంగాణ - సిద్దిపేట అర్బన్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా,రాజ్యాంగ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి సిపిఎం జిల్లా నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ మతోన్మాద శక్తులు రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధంగా చట్టాలలో మార్పులు తీసుకువస్తూ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం, మానవ విలువలు మంట కలుపుతున్నారని, పేదలు, దళితులు, గిరిజనులు, మహిళలు అణగారిన వర్గాలపై దాడులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలపై దాడులు చేస్తూ ఉపాధి అవకాశాలు కూడా లేకుండా చేసి ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తూ చట్టాలను వారికి అనుకూలంగా మార్చుకొని ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తూ దేశాన్ని తాకట్టు పెట్టే విధానాల అనుసరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తుల అప్పగించి పేదలకు అవకాశం లేకుండా దళితులు గిరిజనులకు రిజర్వేషన్లు అమలు కాకుండా విధానాలను అనుసరిస్తున్నారని మండిపడ్డారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన కోసం అంతరాలు లేని సమాజం కోసం పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్,గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్,జాలిగపు శిరీష,నాయకులు వంగ రవీందర్ రెడ్డి, చెప్యాల బాలమణి,ఉమ తదితరులు పాల్గొన్నారు.

మహిళా అదృశ్యం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్:

ఇంట్లో గొడవపడి బయటికి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన ఇర్కోడ్ దర్గా వద్ద శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సిద్దిపేట కాళ్ళకుంట కాలనికి చెందిన కౌసర్ బేగం తన ఇంట్లో ఉన్న వాళ్ళతో శనివారం గొడవపడి ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిపోయింది. బయటికి వెళ్లిన కౌసర్ బేగం తన భర్త అయిన అమీర్‌కు ఫోన్ చేసి ఇంట్లో గొడవ జరిగిందని చెప్పి, అమీర్‌ను ఎక్కడ ఉన్నావని అడగగా ఇరుకోడు దర్గా దగ్గర ఉన్నానని చెప్పాడు. దీంతో కౌసర్ బేగం తన భర్త ఉన్న ఇర్కోడు దర్గా వద్దకు వెళ్ళి కలిసింది. దీంతో అమీర్ తనతో ఉన్న తన అమ్మను ఇంటి దగ్గర దింపి వస్తానని కౌసర్ బేగంకు చెప్పి వెళ్లాడు. అమీర్ తిరిగి దర్గా వద్దకు వచ్చేసరికి తన భార్య కౌసర్ బేగం కనబడలేదు. అమీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అపూర్వ రెడ్డీ తెలిపారు.

అందరికి మహనీయుడు'అంబేద్కరుడు'..

-రాష్ట్ర ఆహార భద్రత సభ్యుడు ఓరుగంటి ఆనంద్



నవతెలంగాణ-బెజ్జంకి

కుల,మత,వర్గాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా అందరికి హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కరుడని రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ కొనియాడారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఓరుగంటి ఆనంద్,ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కవిత,ఎంపీటీసీ గుభిరే శారధ,మాజీ సర్పంచ్ ద్యావపల్లి మంజుల,ఏబివైఎస్ మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స,ఆయా రాజకీయ పార్టీ,అంబేద్కర్ యువజన,మాలమహానాడు,ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రజాప్రతినిధులు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్,సీపీఐ నాయకులు బోనగిరి రూపేశ్,మహేందర్,కాంగ్రెస్ నాయకుడు లింగాల శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు,బీఎస్పీ నాయకులు అంబేద్కర్ చేసిన సేవలపై మాట్లాడారు. దాచారంలో జెడ్పీటీసీ కనగండ్ల కవిత దంపతులు అంబేద్కర్ విగ్రహనికి గజపూలమాల వేసి నివాళులర్పించారు. రేగులపల్లి, గుండారం, కల్లెపల్లి, వడ్లూర్,బేగంపేట,లక్ష్మీపూర్,గుగ్గీల్ల గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహనికి ఆయా గ్రామాల ప్రజలు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.

అంబేద్కర్ పూలే బాటలో ప్రయాణిస్తేనే భవిష్యత్తు

సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి



నవతెలంగాణ- గజ్వేల్

ఏప్రిల్ 14న పురస్కరించుకొని మహనీయుల మాసోత్సవం సందర్భంగా గజ్వేల్ మండలం కొడకండ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చందా ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి మహనీయుల జయంతి ఉత్సవాలలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు పరశురాములు పాల్గొని ప్రసంగించారు. పాశం యాదగిరి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జ్యోతిబా పూలే చేసిన త్యాగం వల్లనే బడుగు బలహీన వర్గాలు బడికి వెళ్లి నాలుగు అక్షరాలు చదువుకొని బాగుపడే అవకాశం కలిగిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం నిర్మించిన సందర్భంలో బడుగు బలహీన వర్గాలు బాగుపడే విధంగా రాజ్యాంగ రచన చేయడం వల్ల కొంత మేలు జరిగిందని అయినప్పటికీ కూడా సమాజంలో చాలా అణగారిన వర్గాలు ఇంకా అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నాయని దీనికోసం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు మరియు ఆదివాసీలు ఐక్యంగా ఉంటూ పోరాటాలు నిర్వహిస్తూ రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారిని అరుణక్క టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ వెంకట కిరణ్, ఎంపీటీసీ అరిగె అశోక్ ఉపాధ్యాయులు చేర్యాల కష్ణ, కొడకండ్ల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తుప్పతి రాములు , ఎస్సై అడికే శంకర్ ,, ప్రధాన కార్యదర్శి బందేలా కరుణాకర్, మాజీ అధ్యక్షులు ఎడ్ల భూమయ్య, గజ్వేల్ నర్సింలు, కొడిత్యాల భాస్కర్ ,కొడిసెల గిరిబాబు , దొడ్డి ముఖేష్ , ముంద్రాతి రవి,కుక్కల శ్రీనివాస్, చేర్యాల రామచంద్రం ,గజ్వేల్ కీర్తిక, పదిలం రేణుక పాల్గొన్నారు.

ఊరూరా అంబేద్కర్ జయంతి వేడుకలు













నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని అన్ని గ్రామాలలో భారతరత్న డా.,బి.ఆర్, అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మహనీయులు ఉత్సవాల కమిటీ అద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చేబర్తిలో మహనీయులు ఉత్సవాల కమిటీ జాలని యాదగిరి అద్వర్యంలో ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, బిజెపి మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి,ఉత్సవ కమిటీ నాయకులు కనకరాజు,సత్యం,కృష్ణ తో కలసి అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు బబ్బూరి రాందాస్ గౌడ్,రమేశ్ గుప్త, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, నాయకులు గడ్డం ప్రసాద్,మొర్సు శ్రీనివాస్ రెడ్డి,జితేందర్ రెడ్డి, జపాల్ రెడ్డి, కిశోర్, ఎంఆర్పీఎస్ నాయకులు,జైభీం యూత్ సభ్యులు,తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు,చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేకులు కట్ చేసి పంచి పెట్టారు. తిమ్మాయిపల్లి గ్రామంలో మహనీయుల విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్ లు, మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లు, ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్, ఎమ్మార్పీఎస్,టీఎస్ ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక

అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువసేన అధ్యక్షులు గడ్డం యాదగిరి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అంబేద్కర్ యువసేన యూత్ ఉపాధ్యక్షులు పొట్టేల సతీష్,ప్రధానకార్యాదర్షి చౌదరిపల్లి శ్రీనివాస్,యూత్ సభ్యులు గడ్డం రాజు,పొట్టేల స్వామి,పొట్టేల శ్రీకాంత్,పొట్టేల మధు,పలువురు సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ కమిటీ సభ్యులు జంగిలి యాదగిరి, డీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామగళ్ల నరేష్, గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, అవుశర్ల కృష్ణ, సిద్దిరామ్ భద్రయ్య,గోమవరం నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, అందె బాబు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గూడూరు బాలరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గడిపే బాల్ నర్సు అన్నారు. చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొక్కొండ రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లింగంపల్లి సురేందర్, కొక్కొండ వినోద్, కొక్కొండ మహేందర్, లింగంపల్లి విద్యాసాగర్, కొక్కొండ రఘు, కుల సంఘం అధ్యక్షులు కొక్కొండ యాదగిరి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే దేశం పరిపాలన సాగుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట మండలల పరిధిలోని గ్రామాలలో ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు, మాజీ సర్పంచ్ దేవయ్య ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరహరి , రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాగన్న కరుణాకర్, బిట్ల శ్రీనివాస్, నాయకులు మంద పాండ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నా రాణి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ యాదగిరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడవాలని ఎంపిటిసి బాబు అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడ్ యువమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు . ఈ కార్యక్రమంలో స్వామి, బాలయ్య, భూమయ్య, మహేష్, చంద్రశేఖర్, వెంకటేష్, రవి, వంశీ, సోమేశ్వర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా ఆదివారం అంబేద్కర్ జయంతిని యువజన సంఘాలు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలు పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతిని నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి జరుపుకున్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

బాబాసాహెబ్ డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్ పక్కన అంబేద్కర్ సర్కిల్ వద్ద జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి కవిత, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

బడుగు బలహీన వర్గాలకు సమానమైన అవకాశాలు కల్పిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించడమే నిజమైన నివాళి అని సిపిఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గౌరవెల్లి కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బైరగొని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కొమ్ముల పర్శరాములు, అంబెద్కర్ సంఘం మాజీ అధ్యక్ష కార్యదర్శులు చిట్టల కొమురయ్య, పర్శయ్య, కె.వెంకటస్వామి, తడూరి సురేష్, మాచర్ల కొమురయ్య, శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు కొమ్ముల శ్రీనివాస్, రమేష్, మజ్జిగ మధు, రాజు, సూరంపెల్లి పర్శరములు, కొమ్ముల శివ, తరుణ్, బలరాం, వంశీ, శేఖర్, టి రాజయ్య, వెంకటయ్య, శ్రీలత, కొమ్ముల వనిత, సంధ్య, రాజవ్వ, ఎల్లవ్వ తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ ములుగు

మండల పరిధిలోని బైలంపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భార్గవ్ ,సుధాకర్ ,కష్ట బాలస్వామి ,కుమార్, కర్రోలా ఐలయ్య శ్యామ్ సుందర్ రెడ్డి ,స్వామి ,చంద్రం,రాములు, మల్లేష్,పాల్గొన్నారు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసి స్వేచ్ఛ,సమానత్వం, ఆత్మగౌరవం తీసుకువచ్చారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం యువత ఎప్పుడు ముందుండాలని తెలియజేశారు. అలాగే నందారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి లింగాల ప్రవీణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లింగాల ఎల్లయ్య, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు లింగాల సుధాకర్, ఉపాధ్యక్షులు పెరుక బాబు, కోశాధికారి పెరుక స్వామి, లింగాల సురేందర్, లింగాల బాబు, వంగపల్లి రాజు, పబ్బోజు నవీన్ లతో లింగాల దిలీప్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. దాత భవాని సహకారంతో వృద్ధాశ్రమంలో కిరాణా సామాను అందజేసినట్లు సీనియర్ నాయకులు గంప కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పుల్లూరి శివకుమార్, నేతి వేణు, జోన్ చైర్మన్ తుడుపునూరి కష్ణవేణి, వాసవి క్లబ్ అధ్యక్షుడు చకిలం రవి, కోశాధికారి ఇల్లెందుల నాగేందర్, పి ఆర్వో సోమ దుర్గయ్య, అర్వపల్లి హరి కిరణ్, శివసంతోష్, వాసవి మిత్రులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బిజెపి సర్వ గారి భూపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పడాల రాములు , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, జిల్లా కో ఆప్షన్ సయ్యద్ .రహీముద్దీన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలతో పాటు యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

నవతెలంగాణ ములుగు

మామిడాల గ్రామంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు ఎర్రోళ్ల మల్లేష్ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని ఆయన అన్ని వర్గాలకు మేలు చేశారని రాజ్యాంగం ఆయన రాసి ఉండకపోతే అణగారిన వర్గాలు ఇప్పటికి కూడా ఈ స్థాయిలో ఉండేవి కావని ఆయన అన్నారు డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ అసాధారణ వ్యక్తి అనడం కంటే ఆయనను ఒక శక్తిగా చెప్పుకోవచ్చున్నారు ఎందుకంటే ఆయన భారత దేశపు న్యాయవేత్త.. ఆర్థికవేత్త.. సంఘ సంస్కర్త.. రాజకీయవేత్త.. అన్నింటికి మించి భారత రాజ్యాంగ రూపకర్త అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల పోచయ్య బహిలింపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శేఖర్ ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-బెజ్జంకి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని మాజీ సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి కొనియాడారు.ఆదివారం మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహన్ని స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి,ఎంపీటీసీ కొమిరే మల్లేశం అవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడారు. మనుషుల మనుగడకు స్పూర్తినిచ్చేవాళ్ళు దేవుళ్లుగా నిలిచిపోతా రని..ప్రపంచ దేశాలకు దీటుగా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చట్టాలను రుపొందించిన మహనీయుడు అంబేద్కరుడన్నారు. గ్రామస్తులు హజరయ్యారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆయన సూచించిన విధంగా ముందు సాగుతామని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, అంబేద్కర్ సంఘం నాయకులు ఎల్లయ్య, కిష్టయ్య, రాములు, బాల్ నర్సయ్య రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. అదేవిధంగా సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

నవతెలంగాణ -కొమురవెల్లి

అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని కొమురవెల్లి మల్లన్న ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రము లో, గౌరాయపల్లి లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, నాయకులు వళ్ళద్రి అంజిరెడ్డి, సనాది భాస్కర్, లింగంపల్లి కనకరాజు, కొయ్యడా శ్రీనివాస్, నరసింహారెడ్డి ,జంగని రవి, యూత్ అధ్యక్షులు మాట్ల మురళి ,లింగంపల్లి శ్రీనివాస్,చింతల రమేష్, ఏర్పుల రాజు,మాట్ల శ్రీనివాస్, తాడూరు తిరుపతి, తాడూరు చంద్రం, పాల్గొన్నారు

నవతెలంగాణ - మిరు దొడ్డి

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మిరుదొడ్డి , అక్బర్ పేట భూంపల్లి మండలం లింగుపల్లి ,అల్వాల ,చెప్యాలా మల్లుపల్లి, అందే , కొండాపూర్ భూంపల్లి అక్బర్పేట ఖాజీపూర్, మోతే, భూంపల్లి తదితర గ్రామాల్లో అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ సంఘాల సభ్యులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అంబేద్కర్ కలగాన ఆశలు ప్రతి ఒక్క నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రతాప్, నరేష్, మహేష్ ,మండల యాదగిరి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతితులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మేడిపల్లి నరసింహ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ వెంకటేష్,గుస్క గోవర్ధన్, పుట్ట రాజు,గుస్క రామదాస్, బుట్టి ఆగమల్లు, పుట్ట యాదయ్య, కొ డిపల్లి ప్రశాంత్ కుమార్, కాటం శ్రీనివాస్, పుట్ట మల్లికార్జున్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గుస్క వాసంతి, బుట్టి సాయికుమార్, కమలాపురం సావిత్రి, పుట్ట కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల అడ్‌హక్ కమిటి ఆధ్వర్యంలో

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం చేర్యాల న్యాయవాదుల అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాదుల అడ్ హక్ కమిటీ కన్వీనర్ ఆరెళ్ల వీర మల్లయ్య పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు గాజుల రవీందర్,మెరుగు రమేష్, కమిటీ సభ్యులు నల్లగొండ సంతోష్, గుస్క వెంకటేష్,పొన్నం సురేష్ ,దర్శనం ప్రశాంత్ ,మోకు రాజి రెడ్డి ,కుర్రి తిరుమలేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



























బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం బార్ అసోసియేషన్ చేర్యాల అధ్యక్షులు భూమిగారి మనోహర్ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని కోర్టు ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది అనంతుల రవీందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాటం సురేందర్, ప్రధాన కార్యదర్శి తాటికొండ ప్రణీత్, సహాయ కార్యదర్శి పర్వతం రాములు, క్రీడలు, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ఊట్కూరి అమర్, న్యాయవాదులు ఇప్పకాయల భాస్కర్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ- మిరుదొడ్డి

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండలం మోత గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు ఎస్సై రవికాంతరావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేటి మల్లయ్య(48) వేసిన బోరు పడక చేసిన అప్పులు తీర్చగా అప్పుల పాలు కావడంతో మనస్థాపానికి గురై రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లయ్య తన వ్యవసాయ పొలంలో రెండు బోర్లు వేసి ఎనిమిది లక్షల వరకు అప్పు కట్టాల్సి వచ్చింది. అతనికి ఎకరా 20 గుంటల పొలం ఉండగా, వేసిన వరి పంట పూర్తిగా ఎండిపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని ఇంటి పక్కనే ఉన్న పశువుల పాకలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునికి భార్య కలవ కుమారుడు మహేష్‌లు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గ్రామస్తులు కోరారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వేడుకలు



నవ తెలంగాణ -కొమురవెల్లి

కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండలంలో పోసానిపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్ మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల్లో పుట్టి వెలివాడ బతుకులు చూసి పట్టుదలతో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని తన చదువును కొనసాగించి భారతదేశ అత్యున్నత రాజ్యాంగాన్ని రచించడానికి కారణమయ్యాడన్నారు. చదువుతూనే మనిషి జ్ఞానం సమాజంలో గౌరవం దక్కుతుందని అంబేద్కర్ జీవితమే ఒక నిదర్శనం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కుండని బాబు, రాజు ,ఎల్లయ్య, యాదగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



నవ తెలంగాణ -కొమురవెల్లి

కొమురవెల్లి సీపీఎం పార్టీ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడురి రవీందర్, అత్తిని శారద, మండల నాయకులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, ఆరుట్ల రవి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవ తెలంగాణ - సిద్దిపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బి డి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ , సడిమేల డేవిడ్ లు మాట్లాడుతూ అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించాడు అని అన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడని అన్నారు. అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ టి యు నాయకులు శివరాత్రి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు దుర్గా రాములు, దస్తగిరి కోడూరు రాజు, దబ్బేట రాకేష్, ఎర్ర ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో భీమ్ ర్యాలీ



నవ తెలంగాణ - సిద్దిపేట

అంబేద్కర్ జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో భీమ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జంజీరపు ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల ప్రవీణ్, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి విజయ్, పట్టణ యూత్ అధ్యక్షులు బొమ్మల అజయ్, సందీప్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి సుజాత ప్రసాద్‌కు గోల్డ్ మెడల్



నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన ప్రముఖ కవయిత్రి ఎర్రగుంట సుజాత ప్రసాద్ కు అరుదైన గౌరవం దక్కింది. సుజాత ప్రసాద్ రాసిన కవితలకు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ త్యాగరాయ గానసభలో కవయిత్రి సుజాత కు మయూరి అవార్డు ,గోల్డ్ మెడల్ తో పాటు నగదు బహుమతిని అందజేశారు.

బీఆర్ఎస్, బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-తొగుట

మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన 20 బీఆర్ఎస్ యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆనంతరం బీఎస్పీ తొగు ట మండల అధ్యక్షులు జీడిపల్లి రాజు, ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. జీడిపల్లి స్వామి, సుధాకర్, బాబు, జీడిపల్లి శేఖర్, దుబాసి ప్రశాంత్, జీడిపల్లి రాజమల్లు తది తరులు ఉన్నారు.

సీఎం రేవంత్ పై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు పూటకో పార్టీ మార్చే కత్తి కార్తీక కు లేదని మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. మొన్నటి దాకా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్తీక నేడు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్తిక ఆరు గ్యారెంటీలతో దుబ్బాకలో ప్రచారం చేసినప్పుడు సోయి లేదా అని మండి పడ్డారు. రాజకీయం చేయడం అంటే అమీన్ పూర్ భూముల్లో ప్రజలను మోసం చేసినట్టు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల స్వామి,బండారు లాలు, సూరంపల్లి ప్రవీణ్,పడాల మల్లేశం,మల్లారెడ్డి, సంపత్ రెడ్డి,దాకొల్ల ఆంజనేయులు గౌడ్, బ్యాగరి రాజు, తలారి యేసు పాల్గొన్నారు.

వల్లంపట్లలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, గ్రామస్తుల సహకారం, అంబేద్కర్ విగ్రహ దాత మాజీ సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నిజామాబాద్ ఏసిపి తుమ్మలపల్లి నారాయణ, మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ, లు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

మతోన్మాద, అవకాశ వాద పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి
- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్



నవతెలంగాణ-మద్దూరు

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, అవకాశ వాద పార్టీలను ఓడించి.నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలకు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ పిలుపునిచ్చారు. సీపీఎం దూల్మిట్ట మండల కార్యకర్తల సమావేశం ఓట్టెల సత్యనారాయణ అధ్యక్షతన దూల్మిట్టలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన నిరుద్యోగం, పేదరికం, ఆకలి పెరిగి పోయాయని, అంతేకాకుండా మతోన్మాద విధానాలు అనుసరిస్తూ ప్రజలను విడదీస్తూ దేశ లౌకిక తత్వాన్ని , ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఓడించాలని పిలుపునిచ్చారు. దేశం వెనుకబడటానికి కారణమైన కాంగ్రెస్ అవకాశ వాద రాజకీయాలు చేస్తూ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ గత పది సంవత్సరాలుగా నియంతృత్వంగా వ్యవహరించిందని ఫలితంగా ప్రజలు విస్మరించారని, ఎలాంటి చరిత్ర లేని వ్యక్తులు అభ్యర్థులుగా పోటీ కొస్తున్నారని అన్నారు. నీతి, నిజాయితీ పోరాటాల వారసత్వం కలిగిన సిపిఎం భువనగిరి పార్లమెంటు స్థానంలో పోటీ చేస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో మతోన్మాద, అవకాశ వాద రాజకీయాలు చేస్తున్న పార్టీలను తిరస్కరించాలని, పదవుల కోసం పార్టీలను మారి అనైతికంగా వ్యవహరిస్తున్న వారిని చిత్తుగా ఓడించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గొడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, పోలిరెడ్డి రాజు, మల్ల మొగిలి, తీగుళ్ల కనకయ్య, చొప్పరి కనకరాజు, రాజేందర్, కిష్టయ్య, కాశి రాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆదిశక్తి స్వరూపులు

- ధర్మబద్ధమైన వ్యాపారం ఆర్యవైశ్యులకే సాధ్యం
- నాచగిరి సత్ర నిర్మాణానికి సహకారం అందించా.
- డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

మహిళలు ఆదిశక్తి స్వరూపులని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ వాసవి క్లబ్, మహిళా విభాగం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐత రత్నాకర్ గుప్త, జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, గవర్నర్ డాక్టర్ సుధారాణి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత, రాష్ట్ర కార్యదర్శి నాగరాణిలతో కలిసి ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ఆర్యవైశ్య యువత, ఆర్యవైశ్య మహిళలు సైతం అన్ని రంగాల్లో ముందుంటున్నట్లు స్పష్టం చేశారు. విద్యా వ్యాపార రంగాలతో పాటు రాజకీయ, సామాజిక సేవలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులు సకలగుణ సంపన్నులని, న్యాయ, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని అన్నారు. నిష్కల్మషమైన మంచి మనస్తత్వం, సేవాభావం, దాతృత్వం కలిగిన గజ్వేల్ ఆర్యవైశ్యులతో తనకు నాలుగు దశాబ్దాలుగా ఎంతో సాన్నిహిత్యం ఉన్నట్లు స్పష్టం చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం కృషి, పట్టుదలతో ఎవరిపై ఆధారపడకుండా తమ కష్టాన్ని నమ్ముకుంటూ నిజాయితీగా సంపాదించే ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. అయితే వారు సంపాదించిన డబ్బులో కొంత దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేసి శ్రీ వాసవి మాత ఆశీస్సులు పొందుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విషయంలోనూ తనకు ఆర్యవైశ్యులు ఎంతో అండగా నిలిచారని, నాచగిరి ఆర్యవైశ్య సత్ర నిర్మాణానికి తన వంతు సహకారం అందించగా, వారి రుణం ఏమిచ్చినా తీర్చుకోలేనని అన్నారు. తనపై ఎప్పుడూ అదే ప్రేమ, అనురాగం ఉండాలని, అయితే వారి కష్టసుఖాలలో తాను ఎప్పుడూ భాగస్వామి కానున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందని, ఆర్యవైశ్యులు చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని వివరించారు. వాసవి క్లబ్ అధ్యక్షు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, మహిళా విభాగం అధ్యక్షులు తొడుపునూరి శారద, కౌన్సిలర్ శ్రీనివాస్ గుప్త, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్త, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్ శేఖర్ గుప్త, ఆల్ ఇండియా వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ గుప్త, వైశ్య సంఘం జిల్లా బాధ్యులు అత్తెల్లి లక్ష్మయ్య గుప్త, శ్రీనివాస్ గుప్త, భద్రయ్య గుప్త, ఓంకార్ గుప్త, గోలి సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

సమతా యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో పుష్పాంజలి ఘటించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, బాణసంచా కాల్చి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రపం చానికి, భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేసు కున్నారు. యూత్ అధ్యక్షుడు భాను చందర్ మాట్లాడుతూ" ప్రపంచ చరిత్రలో అంబేద్కర్ ఒక చెరగని ముద్ర, ప్రపంచ మేధావి, న్యాయ కోవిదు డు, ఆర్థిక శాస్త్ర నిపుణులు, ప్రపంచం జ్ఞానానికి చిహ్నంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ని గుర్తించ డం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశ య సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నా రు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే తెలం గాణ రాష్ట్రానికి జవజీవం పోసిందని గుర్తు చేసుకు న్నారు. ఆయన స్ఫూర్తితోనే బీసీ, ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నందు, కర్ణకర్ స్వామి, నర్సింలు, కనకయ్య, నవీన్, రవి, మహేష్, చందు అర్జున్, రాజు, రవి, చింటూ నరేష్, కిష్టయ్య, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం





నవతెలంగాణ-చేర్యాల

భారత రాజ్యాంగం తో పాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సిపిఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు గుండ్ర రవీందర్, రేపాక కుమార్, పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు కొంగరి కృష్ణమూర్తి,చింతకింది దానయ్య యాడారం బ్రహ్మయ్య, తరిగొప్పుల సహదేవులు, బూరుగు ప్రకాష్, కర్ణ కంటి నాగరాజు, తాడూరు ప్రేమ్ కుమార్, రాహుల్ మేడిపల్లి రాజు, కేశిరెడ్డి జైపాల్ రెడ్డి, బూరుగు ప్రకాష్, సల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు బండ కింది అరుణ్ కుమార్, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, దర్శనం రమేష్, రాళ్ల బండి చందు, మేర్గోజు ప్రవీణ్, కొంగరి శ్రీధర్, ఎర్రబోసు అశోక్, మంచాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి గుణగణాలు చూసి ఓటు వేయాలి

కష్టకాలంలో పార్టీకి అండగా ఉండాలి

మెదక్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని గౌరారం లో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు సీమలో గోదావరి జలాలు పారించిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభ్యర్థుల గుణగణాలను చూసి ఓటు వేయాలని వేడుకున్నారు. తాను ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు, కంప్లైంట్స్ ఇస్తున్న బీజేపీ అభ్యర్థి రఘునందన్ కు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. తన జీవితం తెల్ల కాగితం లాంటిది అని తెలిపారు. ప్రత్యక్షంగా నన్ను ఎదుర్కోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను గెలిచిన వెంటనే ట్రస్టు ఏర్పాటు చేసి ముంపు గ్రామాల బాధితులను ఆదుకుంటామని అన్నారు. ప్రతీ ఒక్కరు కేసీఆర్ వెంట నడిచి గెలుపు కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జహంగీర్, ఎంపీపీ లు లతా రమేష్ గౌడ్, లావణ్య అంజన్ గౌడ్, జడ్పీటిసి లు బాలు యాదవ్, అర్జున్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, యూత్ నాయకులు జుబేర్, నాగరాజు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు...

సమ్మర్ క్రికెట్ క్యాంపు నిర్వహణకు మల్లికార్జున్ ఎంపిక



నవ తెలంగాణ - సిద్దిపేట

ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంపు నిర్వహణకు సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ కలకుంట్ల మల్లికార్జున్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ నాపై నమ్మకంతో నియమించినద్దుకు, సహకరించిన మాజీ మంత్రి హరీశ్ రావు, హెచ్ సి ఎ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావుకి, ఉమ్మడి మెదక్ జిల్లా సెక్రటరీ రాజేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్, ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంప్ ఈ నెల 20 నుండి మే 20 వరకు నిర్వహిస్తామని తెలిపారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో నెల రోజులు పాటు క్రికెట్ ఫ్రీ క్యాంప్ ఉంటుందని చెప్పారు. ప్రతిభ కలిగిన గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు సమ్మర్ క్యాంపలు నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈనెల 15 న 10 గంటల నుండి 18 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ అయినా తరువాత ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ పేపర్స్ 19న క్రికెట్టు అసోసియేషన్ సెక్రటరీకి స్టేడియంలో (9849955478) అందచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా క్రికెటర్ అసోసియేషన్ సభ్యులు విజయ్, కిషోర్, బాబు, మధు, సామలేటి మహేష్, మజీద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామ బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మాజీ సిఎం కెసిఆర్ దత్తత గ్రామమైన నర్సన్నపేట గ్రామ బీఆర్ఎస్ నాయకులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో ఆదివారం చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పూడేం రాంరెడ్డి, శివారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి వెంకటేష్, గణేష్, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి, నర్సింలు, కృష్ణ, లింగం, సుధాకర్ రెడ్డి, ముత్యం రెడ్డి, సాయిబాబా, సాయికుమార్, శ్రావణ్ కుమార్, వెంకటేష్, తిరుపతి, తదితరులున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంటేరు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, నర్సన్నపేట కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు పూడెం తిరుపతి రెడ్డి, నాయకులు,తదితరులున్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నవతెలంగాణ- రాయపోల్

భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే ఈ దేశానికి దిక్సూచి అని బైబిల్, కురాన్, భగవద్గీత వంటి మత గ్రంథాల కంటే భారత రాజ్యాంగమే గొప్పదని అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు బ్యాగరి స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రకాష్, బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు.ఆదివారం డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాయపోల్ మండల కేంద్రం, కొత్తపల్లి, ఆరేపల్లి, ఉదయపూర్,వడ్డేపల్లి, బేగంపేట తదితర గ్రామాలలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి, ప్రకాష్ మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం ఒక కులానికి ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదు. అంబేద్కర్ అందరివాడన్నారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మేధావి డా.బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. హిందువులకు భగవద్గీత, క్రైస్తవులకు బైబిల్, ముస్లింలకు కురాన్ ఎంత ప్రాముఖ్యమో ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు స్వామి,కృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రం, ఎస్సీ మోర్చా మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ స్వామి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, నాయకులు చిత్తార, వెంకట్ గౌడ్,సత్యం,రాజు గౌడ్,నరేష్ గౌడ్, సత్యపాల్ రెడ్డి, శ్రీనివాస్, వివిధ గ్రామాల భూతు అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, దళిత బహుజన సంఘాల నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని పెరకబండ గ్రామంలో త్రివర్ణ యూత్ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటంతో యువత శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యల యంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామస్తులు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బోనగిరి మహేందర్,మాజీ ఉప సర్పంచ్ కొంపల్లి బాబు,యూత్ అధ్యక్షుడు కొంపల్లి సుమన్ పాల్గొన్నారు.



నవ తెలంగాణ -దుబ్బాక


అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్,కొంగర రవి,కడుదూరి నరేందర్ రెడ్డి,ఊశయ్యగారి రాజిరెడ్డి,కరాటే శ్రీకాంత్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్,ఆకుల భారత్,మచ్చ శ్రీనివాస్ పలువురున్నారు.

నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్ డి ఓ రామ్మూర్తి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తసిల్దార్ రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నాయకులు , ప్రజాప్రతిని దులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తాజా మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేశారు.



నవ తెలంగాణ- దుబ్బాక

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం,కౌన్సిలర్ ఆస యాదగిరి,పలువురున్నారు.